సాక్షి
పార్వతీపురం మన్యం

ఆదివారం । 19 । ఫిబ్రవరి । 2023



దివ్యాంగ విద్యార్థులకు అండగా...

ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ప్రభుత్వం తీపికబురు అందించింది. పరీక్షల సమయంలో సహాయకుల ఏర్పాటుకు అనుమతినిస్తూ జీఓ జారీచేసింది. - 8లో



కాశీ విశ్వేశ్వరుని సేవలో జెడ్పీ చైర్మన్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కాశీ విశ్వేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. - 8లో

పైడితల్లి దేవస్థానం ఏసీగా సుధారాణి



విజయనగరం టౌన్: విజయనగరం పైడితల్లి అమ్మవారి ఆలయ ఈఓగా కె.ఎల్.సుధారాణిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు శనివారం ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని చెప్పారు. ఇక్కడ ఈఓగా పనిచేసిన కిశోర్‌కుమార్‌ను పార్వతీపురం మన్యం జిల్లా సహాయకమిషనర్‌గా బదిలీ చేశారు.

న్యూస్‌రీల్

సీఎం పేరుతో ప్రత్యేక పూజలు



సంగమేశ్వరస్వామి సన్నిధిలో పూజలు చేస్తున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

వంగర: పవిత్ర పుణ్యక్షేత్రం సంగాంలోని సంగమేశ్వరస్వామిని శ్రీకాకుళం జిల్లా పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి శనివారం దర్శించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేరుతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు.

పక్కుడుభద్రలో ఏనుగుల గుంపు



పక్కుడుభద్ర సమీపంలోని మెట్ట వద్ద ఏనుగుల గుంపు

భామిని: భామిని మండలం పక్కుడుభద్ర సమీపంలోని తివ్వాకొండ మెట్టల సమీపంలోకి ఆరు ఏనుగుల గుంపు శనివారం చేరుకుంది. ఏనుగుల సంచారాన్ని ఎలిఫెంట్ ట్రాకర్స్ గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

మన్యంలో అకాల వర్షం



కురుస్తున్న వర్షం

సీతంపేట: సీతంపేట ఏజెన్సీలో శనివారం తెల్లారు జాము నుంచి అకాల వర్షం కురిసింది. జీడి, మామిడి పూతకు నష్టం వాటిల్లిందని రైతులు చెబుతున్నారు. పూత రాలిపోయిందని, పిందెలు సైతం పడిపోయాయని తెలియజేస్తున్నారు. సీతంపేట, దోనుబాయి, గొయిది, మండ, జొనగ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది.

బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం



బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న నార్కోటిక్స్ పబ్లిక్ ప్రాసిక్యూటర్

చీపురుపల్లిరూరల్: చీపురుపల్లి పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో ఉత్తరాంధ్ర స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ శనివారం సాయంత్రం ప్రారంభమైంది. విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పుట్టినరోజును పురస్కరించుకుని బెల్లాన సింహాచలం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. పోటీలను ఎంపీ సోదరుడు, నార్కోటిక్స్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెల్లాన రవి ప్రారంభించారు. పోటీల్లో 54 జట్లు తలపడుతున్నాయి. మొదటి ముగ్గురు విజేతలకు రూ.10వేలు, రూ.8వేలు, రూ.6వేలు నగదు బహుమతిని అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో ఎంపీ తనయుడు బెల్లాన వంశీకృష్ణ, రాజాం టౌన్ ప్రెసిడెంట్ పాలవలస శ్రీనివాసరావు, బెల్లాన సింహాచలం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సన్యాసిరావు, వంశీ, నిర్వాహకులు శరత్, స్వరూప్, సురేష్, కిరణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

శంభో శంకర





పార్వతీపురం టౌన్: వెంకంపేట శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

- భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి పూజలు
- శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తలోకం
- ముక్కంటేశ్వరునికి అభిషేకాలు, అర్చనలు
- ఆధ్యాత్మిక శోభ



పార్వతీపురం టౌన్: సంగంవలసలో అభిషేకాలు చేస్తున్న మహిళలు

పార్వతీపురంటౌన్: హరహర మహాదేవ.. శంభో శంకర మంత్రోచ్చారణతో శైవక్షేత్రాలు మార్మోగాయి. మహాశివరాత్రి పర్వదినాన నదుల్లో పుణ్యస్నానాలాచరించి ముక్కంటీశ్వరుని దర్శనానికి భక్తులు పోటెత్తారు. అభిషేక ప్రియుడికి మనసారా అభిషేకాలు, అర్చనలు జరిపారు. రోజంతా ఆధ్యాత్మిక చింతనతో గడిపారు. ఉపవాసంతో జాగరణ చేశారు.

- అడ్డాపుశీలలో వెలసిన అతి పురాతన కాశీవిశ్వేశ్వర ఆలయంలో భక్తులు రుద్రాభిషేకాలు జరిపారు. వేకువజామునుంచే కాశీవిశ్వేశ్వరుడిని దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. శివపార్వతుల కల్యాణాన్ని అర్చకులు వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను అలరించాయి.
- పార్వతీపురం పట్టణంలోని పసుపతినాథ్ ఆలయం, సంగంవలస గ్రామంలోని పురాతన కాశీవిశ్వేశ్వర ఆలయం, వెంకంపేటలోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు.



పార్వతీపురం టౌన్: అడ్డాపుశీలలో పూజలు చేస్తున్న అర్చకులు

- మక్కువ: మండలంలోని శాంతేశ్వరం సమీపంలోని ఉమాశాంతీశ్వరాలయం, మక్కువలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం, సాయి రామలింగేశ్వరాలయం, ములక్కాయవలసలోని కాశీవిశ్వేశ్వరాలయం, చెముడులోని భీమలింగేశ్వరాలయంలోని శివలింగాలకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు దీపారాధన జరిపారు.

గుంపస్వామేశ్వరుడికి అభిషేకాలు

కొమరాడ: కోటిపాం పంచాయతీ దేవుని గుంప సమీపంలో నాగవళి, జంఝావతి సంగమంలో వెలిసిన గుంప సోమేశ్వరుడి ఆలయ దర్శనానికి భక్తులు పోటెత్తారు. నదీ సంగమంలో పుణ్యస్నానాలాచరించి స్వామివారిని దర్శించుకున్నారు.

ఉత్తరాంధ్ర జిల్లాల భక్తులతో పాటు ఒడిశా రాష్ట్రానికి చెందిన భక్తులు తరలిరావడంతో క్యూకాంప్లెక్స్‌లు కిక్కిరిశాయి. డీఎస్పీ శుభాష్ ఆధ్వర్యంలో ఎస్‌ఐ ప్రయోగమూర్తి బందోబస్తు విధులు నిర్వహించారు.



మల్లికార్జునస్వామివారికి అభిషేకం చేస్తున్న డిప్యూటీ సీఎం రాజన్నదొర దంపతులు



మల్లికార్జునస్వామివారిని దర్శించుకున్న విద్యాశాఖ మంత్రి బొత్స దంపతులు

జయితిలో ప్రత్యేక పూజలు

మెంటాడ: మండలంలోని జయితి గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీభ్రమరాంభికాసహిత మల్లికార్జునస్వామి వారిని డిప్యూటీసీఎం, గిరిజన సంక్షేమ శాఖమంత్రి పీడిక రాజన్నదొర, రోజమ్మ, విద్యాశాఖామంత్రి, బొత్స సత్యనారాయణ, ఝాన్సీ దంపతులు శనివారం దర్శించుకున్నారు.

వీరికి ఆలయ కమిటీ చైర్మన్ గేదెల సత్యంనాయుడు, ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వీరి చేతుల మీదుగా అర్చకులు పూజలు జరిపి ఆశీర్వచనాలు అందజేశారు.



పార్వతీపురం టౌన్: అగ్రహారం శివాలయం వద్ద బారులు తీరిన భక్తులు



కొమరాడ: నాగావళి నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు



మక్కువ: ములక్కాయవలసలోని కాశీవిశ్వేశ్వరాలయంవద్ద బారులు తీరిన భక్తులు

రూ.30 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు

సీతానగరం: మండలంలో 25 కిలోమీటర్ల మేర విస్తరించిన మక్కువ–అజ్జాడ బీటీ రోడ్డులో చినభోగిలి నుంచి మక్కువ వరకు 15 కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా పాడైంది. వాహనరాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దీనిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు పనులకు రూ.30 కోట్లు కేటాయించింది. ఇందులో తొలివిడతగా రూ.8కోట్లు మంజూరు చేయడంతో ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డు విస్తరణ పనులను ముమ్మరం చేశారు. 30 చోట్ల కల్వర్టుల నిర్మాణంతో పాటు అవసరమైన చోట భూమిని సేకరించి రోడ్డును వెడల్పు చేస్తామని ఆర్‌అండ్‌బీ ఏఈ రామ్మోహనరావు తెలిపారు.



జేసీబీతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు

భక్త తీర్థం



భక్తజన సంద్రంగా మారిన రామతీర్థం

నెల్లిమర్ల రూరల్: శివరాత్రి పర్వదినాన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం భక్త జనంతో పులకించింది. శివరాత్రి, శనిత్రయోదశి ఒకేరోజు కావడంతో ఆలయ ప్రాంగాణం భక్తజన సంద్రంగా మారింది. సాక్షాత్తు శ్రీరాముడే శివుని తారకమంత్రం జపించారని విశ్వసించిన భక్తులు సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చి రాముడి సన్నిధిలో శివరాత్రి జాగరణ చేశారు. తమ హృదయాల్లో శివకేశవులకు బేధంలేదని చాటారు. శ్రీరామస్వామివారి ఆలయం, ఆలయ క్షేత్ర పాలకుడైన ఉమాసదాశివ ఆలయం, రామకోనేరు, బోడికొండ, గురుభక్తుల కొండ, దుర్గాభైరవ కొండ తదితర ప్రాంతాలన్నీ భక్తజనంతో కిక్కిరిసాయి. అటు గొర్లిపేట గ్రామం నుంచి ఇటు దేవునెలివాడ వరకు భక్తజన జాతర కనిపించింది. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశా రాష్ట్రం నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు చేశారు. ఆలయ క్షేత్ర పాలకుడైన ఉమాసదాశివ ఆలయంలో అర్చకస్వామి మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో వేకువజాము నుంచే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం వైభవంగా జరిపించారు. 11 రకాల ఫలరసాలు, భస్మ, చందన, హరిద్రాకుంకుమ, సుగంద ద్రవ్య, నారికేళ జలాలతో శివుడికి మహాభిషేకాన్ని జరిపించారు. రామతీర్థం బోడికొండ పర్వతంపై శిఖరదీపాన్ని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు వెలిగించారు. రెండు రోజుల పాటు శిఖర దీపం కొండపై వెలగనుంది.

ట్యాక్స్ చెల్లించని వాహనాలపై నిఘా

- జిల్లాలో ట్యాక్స్ చెల్లించని 2,651 వాహనాల గుర్తింపు
- వాటి యజమానులకు నోటీసులు
- మార్చి 31వ తేదీ వరకు గడువు ఇచ్చిన రవాణాశాఖ
- వాహన తనిఖీలకు 3 బృందాల ఏర్పాటు
- పట్టుబడితే సీజ్, 200 శాతం జరిమానా



పార్వతీపురం-సాలూరు రోడ్డులో వాహన తనిఖీలు

పన్నుల చెల్లించని వాహనాలివే...	
వాహనాలు	సంఖ్య
గూడ్స్ వాహనాలు	943
మ్యాక్సీ క్యాబ్‌లు	247
ప్రైవేట్ స్కూల్ బస్సులు	34
ప్రైవేట్ అంబులెన్సులు	14
కమర్షియల్ ట్రయిలర్‌లు	1371
స్టేజ్ క్యారియర్ వాహనాలు	29
ఇతర వాహనాలు	13

పార్వతీపురంటౌన్: జిల్లాలో వేలాదిమంది వాహన చోదకులు నిర్ధిష్ట సమయానికి ట్యాక్స్ చెల్లించడం లేదు. వాహనాలను దొడ్డి దారిలో తిప్పుతున్నారు. ఇటువంటి వారిపై జిల్లా రవాణా శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. వాహనాల జాబితాను సిద్ధం చేసింది. వాహనదారుల చిరునామాల ఆధారంగా నోటీసులు పంపిస్తోంది. అప్పటికీ ట్యాక్స్ చెల్లించకుండా వాహనాలను రోడ్డుపై తిప్పితే పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. సీజ్ చేయడంతో పాటు భారీగా జరిమానాలు విధించనుంది. వాహనదారులకు చివరి అవకాశంగా మార్చి ఆఖరి వరకు గడువు ఇచ్చింది. కాలం తీరిన, ప్రమాదాల్లో స్క్రాప్‌గా మారిన వాహనాలు ఉంటే వాటి వివరాలతో సంబంధిత యజమానులు లిఖిత పూర్వకంగా రవాణాశాఖ కార్యాలయంలో అందజేయాల్సి ఉంది.

వాహనదారులకు నోటీసులు, మెసేజ్‌లు

పార్వతీపురం మన్యం జిల్లాలో ట్యాక్స్ చెల్లించని వివిధ రకాల వాహనాలు 2,561 ఉన్నట్టు రవాణా అధికారులు లెక్క తేల్చారు. త్రైమాసిక పన్ను పెండింగ్ ఉన్న వాహనాల యజమానులకు రవాణాశాఖ సెల్‌ఫోన్ల ద్వారా మెసేజ్, ఇళ్లకు నోటీసులు పంపిస్తున్నారు. మార్చి 31వ తేదీలోపు వాహనాలకు సంబంధించి త్రైమాసిక ట్యాక్స్ పెండింగ్ బకాయిలను పూర్తిగా చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఒకవేళ వాహనం ప్రమాదంతో స్క్రాప్‌గా మారినా, కాలం తీరిన వాహనాలను స్క్రాప్‌గా మార్చేసినట్టితే ఆర్సీ, పర్మిట్ తదితర వాటిని పేపర్ రూపంలో అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. స్క్రాప్‌గా పరిగణించిన వాహనాలకు సంబంధించి ఆ వాహనం ఎక్కడా తిరగడం లేదని ఆ గ్రామ, వార్డు వీఆర్వోతో ధ్రువీకరించాలి. ఈ వివరాలను గడువులోపు ఇవ్వాలని, లేకుంటే ఆ తర్వాత స్క్రాప్ వాహనాలకు సైతం ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుందని రవాణాశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

త్రైమాసిక ట్యాక్సు ఇలా..

కమర్షియల్ ట్రాక్టర్‌కు రూ.760, లైట్ గూడ్స్ వెహికల్ రూ.1,050, మీడియం గూడ్స్ వెహికల్‌కు రూ.5 వేలు, హెవీగూడ్స్ వెహికల్, ఆర్టిక్యులేటెడ్ వాహనాలకు రూ.10 వేలు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు రూ.40 వేలు, అంబులెన్స్‌ల రూ.830, స్టేజ్ క్యారేజీస్ సీటుకు రూ.400 నుంచి రూ.700 వరకు, కాంట్రాక్టు క్యారేజీ (ఇంటర్ స్టేట్ పర్మిట్ సీటుకు) రూ.3,750, రెండు జిల్లాలకు కలిపి పర్మిట్ సీటుకు రూ.1,250, ఒక జిల్లాకు రూ.1,000, మ్యాక్సీ క్యాబ్ సీటుకు రూ.630 చొప్పున ట్యాక్స్ చెల్లించాలి.

జిల్లా వ్యాప్తంగా 3 బృందాల ఏర్పాటు

జిల్లాలో పార్వతీపురం, పాలకొండ, సాలూరు ఎంవీల ఆధ్వర్యంలో 3 బృందాలను ఏర్పాటు చేశారు. పన్ను పెండింగ్‌లో ఉన్న వాహనాలు గడువులోపు చెల్లించకుంటే రవాణా అధికారులు కొరడా ఝుళిపించనున్నారు. అధికారులు తనిఖీల్లో పట్టుబడితే రెట్టింపు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. బకాయిలను స్వచ్ఛందంగా కడితే వాహన ట్యాక్స్‌తో పాటు 50 శాతం పెనాల్టీతో కలిపి చెల్లించాల్సి ఉంటుంది. అదే, అధికారుల తనిఖీల్లో పట్టుబడితే 200 శాతం పెనాల్టీతో ట్యాక్స్ వసూలు చేస్తారు. వాహనాన్ని సీజ్‌చేసి కోర్టులో ప్రాసిక్యూషన్‌కు పెట్టనున్నారు. ఎక్కువగా ట్రాక్టర్లకు సంబంధించి ట్రయిలర్లు ఇతరులు కొనుగోలు చేసి వాటిని తన పేరు మీద మార్చుకునే ఘటనలు ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. రాయితీలపై వాహనాలను కొనుగోలు చేసిన యజమానులు కూడా ఇప్పటి వరకు ఒక పైసా పన్ను చెల్లించలేదంటున్నారు. వీరంతా గడువులోగా పన్ను చెల్లించాలని అధికారులు పేర్కొంటున్నారు.

సమయానికి ట్యాక్స్ చెల్లించాలి



వాహనాల పెండింగ్ ట్యాక్స్‌లను గడువులోగా ప్రతి వాహనదారుడు చెల్లించాలి. తనిఖీల్లో పట్టుబడితే రెండు రెట్లు పెనాల్టీ ఉంటుంది. రహదారులపై తిప్పని, స్క్రాప్ పరిగణించిన వాహనాల వివరాలను వచ్చే నెల 31వ తేదీలోపు సమీపంలోని రవాణా కార్యాలయాల్లో అందజేయాలి. వాటిని స్క్రాప్ కింద పరిగణించి పెండింగ్ ఉన్న జాబితా నుంచి ఆ వాహనాలను తొలిగిస్తాం. ప్రతి వాహనదారుడు సహకరించాలి. – సి.మల్లికార్జున రెడ్డి, జిల్లా రవాణాశాఖాధికారి, పార్వతీపురం మన్యం



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

పార్వతీపురం మన్యం జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 8977519109 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పాలకొండ	రూ. 580/-
కురుపాం	రూ. 775/-
పార్వతీపురం	రూ. 880/-
సాలూరు	రూ. 780/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

క్లుప్తంగా

గడ్డివాములు దగ్ధం


మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

బొండపల్లి: మండలంలోని రాచకిండాం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు రైతులకు చెందిన రెండు గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన కోయ్యాన అప్పలనాయుడు, కోయ్యాన పోలీసుకు చెందిన గడ్డివాములు పూర్తిగా కాలిపోయాయి. పొగ తాగి గడ్డివాములపై పడేయడంతో మంటలు వ్యాపించినట్లు తెలిసింది. గ్రామస్తులు అప్రమత్తమై మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో గజపతినగరంలోని అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలును అదుపు చేశారు. ప్రమాదంలో రూ.40 వేల వరకు నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

యువకుడిపై కేసు నమోదు

రేగిడి: మండలంలోని వావిలవలస గ్రామానికి చెందిన మీసాల లక్ష్మునాయుడుపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ ఇ.శ్రీనివాసరావు శనివారం విలేకరులకు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన ఓ యువతిని తీసుకొని వెళ్లిపోయాడని ఎస్‌ఐ తెలిపారు. యువతి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

మహిళ ఆత్మహత్య

విజయనగరం క్రైమ్: బాత్రూమ్‌లో ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వన్‌టౌన్ పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. బొబ్బాదిపేటకు చెందిన మండా జ్యోత్స్న(30) ఈ నెల 16న తన భర్తను రైలెక్కించేందుకు వచ్చి ఇంటికి తిరిగిరాలేదు. ఈ మేరకు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే 17న మధ్యాహ్నం ఆమె తిరిగి ఇంటికి వచ్చింది. ఎక్కడకు వెళ్లావని అందరూ ప్రశ్నించడంతో ఆమె మనస్తాపం చెందింది. శనివారం మధ్యాహ్నం బాత్రూమ్‌కి వెళ్లింది. గదిలో ఉన్న కిటికీకీ చున్నీతో ఉరి వేసుకుంది. ఎంతసేపటికీ తలుపు తీయకపోవడంతో అనుమానంతో కుటుంబ సభ్యులు వచ్చి చూసి, వెంటనే జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ జ్యోత్స్న మృతి చెందింది. ఏఎస్‌ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్‌బీఐ ఏజీఎం కృష్ణమోహన్


మాట్లాడుతున్న ఏజీఎం కృష్ణమోహన్

తెర్లాం: భారతీయ స్టేట్ బ్యాంక్ ద్వారా అందిస్తున్న సేవలను రైతులు,ఉద్యోగులు, వ్యాపారులు, డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ ఏజీఎం (అమరావతి) వి. కృష్ణమోహన్ అన్నారు. మండల కేంద్రంలోని పాతబస్టాండ్ ఆవరణలో ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ డి. మధుసూదన్ రావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'ఎస్‌బీఐ రాత్రి శివర్ ' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎస్‌బీఐ ద్వారా రైతులకు అనేక రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే డ్వాక్రా మహిళలు, వ్యాపారులు కూడా రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఎస్‌బీఐ తెర్లాం బ్రాంచ్ మేనేజర్ డి. మధుసూదన్‌రావు మాట్లాడుతూ, ప్రతి ఏటా కోట్లాది రూపాయల రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల వెలుగు ఏపీఎం టి.రాము, బ్యాంక్ సిబ్బంది, రైతులు, ఉద్యోగులు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)	
విశాఖపట్నం	రూ. 420.00
విజయనగరం	రూ. 424.00
శ్రీకాకుళం	రూ. 424.00

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	56,150-00
బంగారం(22సి. 10గ్రా.)	51,800-00
వెండి (కిలో)	71,200-00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹102	₹174	₹ 184

దివ్యాంగ విద్యార్థులకు అండగా...

- పది పరీక్షల్లో మినహాయింపులు
- వైకల్యం ఆధారంగా పరీక్ష రాసేందుకు సహాయకుల అనుమతి
- మార్గదర్శకాలు జారీ చేసిన విద్యా శాఖ


బాడంగి ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాల గల పిల్లలకు బోధన

దివ్యాంగ విద్యార్థులు భవిష్యత్‌లో మరింత ఎదిగేందుకు విద్యాపరమైన మినహాయింపులు ఇస్తూ ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా పదో తరగతి పరీక్షల్లో రాసేందుకు సహాయకుల నియామకానికి సంబంధించి మరింత వెసులుబాటు కల్పించింది.

రామభద్రపురం: ప్రత్యేక అవసరాల గల వారికి విద్యనందించడంలో గత ప్రభుత్వాలు సమగ్ర విద్యా విధానాలు కల్పించడంలో విఫలమయ్యాయి. వీరి సర్వతోముఖాభివృద్ధికి చట్టాలు తెచ్చినా సంబంధిత శాఖల మధ్య సమన్వయం లేక అవి నీటి మీద రాతలుగానే మిగిలిపోయాయి. వారు ఉన్నత చదువులు చదవలేక మధ్యలోనే ఆపేయడం, బడికి వెళ్లకపోవడం జరుగుతూ వచ్చింది. విద్యాహక్కు చట్టం ప్రకారం అందరూ చదవాలి. అయితే సాధారణ విద్యార్థులతో పాటు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను ఒకేలా చూడకుండా రెండేళ్ల క్రితం 10వ తరగతి చదువుతున్న ప్రత్యేక అవసరాల విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తీర్ణత మార్కుల శాతాన్ని తగ్గించడంతో పాటు ప్రతి గంటకు 20 నిమిషాలు అదనపు సమయం ఇచ్చింది. అప్పట్లో కేవలం అంధత్వం, రెండు చేతులు పని చేయని వారికి మాత్రమే పరీక్షలు రాసేందుకు ప్రత్యేక సహాయకులను అనుమతి ఇచ్చింది. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి పాఠశాలల్లో ప్రత్యేక అవసరాల గల విద్యార్థులు పరీక్షల గండం నుంచి గట్టెక్కడానికి చేయూత అందించనుంది. ఒక్క మూగ, చెముడు తప్ప మిగిలిన అన్ని రకాల వైకల్యాలు గల విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు సహాయకులను అనుమతితో ప్రత్యేక సడలింపులు ఇస్తూ జీవో నెంబర్ 86 ప్రకారం మార్గదర్శకాలు జారీ చేసింది. 2016 దివ్యాంగుల చట్టం ప్రకారం 21 రకాల వైకల్యాలను ప్రభుత్వం గుర్తించింది. ఇందులో లెప్రసి క్యూర్డ్, పర్మనెంట్ ఫిజికల్ ఎంపైర్మెంట్, స్పైనల్ కార్డ్ ఇంజురీ, అభ్యసనా సామర్థ్య లోపం, మానసిక వైకల్యం, ఆటిజం, మానసిక రుగ్మత, బహుళ వైకల్యం, హీమోఫిలియా, తలసేమియా, సికిల్ సెల్ ఎనీమియా, క్రానిక్ న్యూరాజికల్ కండిషన్స్, తదితర వైకల్యాలు గల విద్యార్థులకు సహాయకులను నియమించుకోవచ్చనని అనుమతి ఇచ్చింది. దీంతో ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణతను సాధించాలన్న విద్యాచట్టం, సమగ్ర శిక్షా భియాన్ ఆశయాల సాధనకు మార్గం సుగమం అయిందని ఆయా శాఖల అధికారులు చెబుతున్నారు. శారీరక, మానసిక వైకల్యాల కారణంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు అధికశాతం చదువు మధ్యలో మానేస్తున్నారు. తరగతులు పెరిగే కొద్దీ బడి మానేసే వారి సంఖ్య ఎక్కువ అవుతోంది. ముఖ్యంగా తొమ్మిది, పది తరగతుల్లో వీరి సంఖ్య ఎక్కువగా ఉంటుందోన్న విషయం పలు సర్వేల్లో వెల్లడైంది. ఆసక్తి ఉన్నప్పటికీ ఉత్తీర్ణతకు అవసరమైన మార్కులను సాధించలేక మరికొందరు పదో తరగతి తర్వాత చదువులను కొనసాగించలేకపోతున్నారు. జిల్లాలో ఈ ఏడాది 395 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. గతంలో ఆరు నుంచి ఇంటర్ వరకు చదువుతున్న అన్ని రకాల వైకల్యాలు ఉన్న విద్యార్థులకు 35 ఉన్న ఉత్తీర్ణత శాతాన్ని 20 శాతానికి సడలింపుతో పాటు ఫీజు మినహాయింపునిస్తూ గతంలో పలు జీవో నంబర్లుతో మార్గదర్శకాలు ఇచ్చిన ప్రభుత్వం ఎస్ఎస్ఏ విలీనవిద్య యంత్రాంగం, విద్యార్థుల తల్లిదండ్రులు చేసిన విజ్ఞప్తుల మేరకు పరీక్షల విధానంలో మినహాయింపులు ఇస్తూ పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలు జారీ చేయడంతో ఆయా వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

మెరుగవుతున్న హాజరు శాతం



2016 దివ్యాంగుల చట్టం ప్రకారం ప్రభుత్వం గుర్తించిన 21 రకాల వైకల్యాలలో మూగ, చెముడు తప్ప మిగిలిన అన్ని వైకల్యాలు కలిగిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సహాయకులను నియామక అనుమతినిస్తూ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాటు గతంలో ఇచ్చిన జీవోల ప్రకారం విద్యార్థులకు పరీక్షలు ఫీజు మినహాయింపు, ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గించడం వలన ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతంతో పాటు ఉత్తీర్ణత శాతం పెరుగుతుంది. అలాగే పిల్లల తల్లిదండ్రులకు ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుంది.

– లింగేశ్వరరెడ్డి, డీఈఓ, విజయనగరం

రాష్ట్ర స్థాయి పోటీలకు చెస్ జిల్లా జట్టు సిద్ధం


రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు

విజయనగరం: రాష్ట్ర స్థాయిలో జరగనున్న అండర్ – 19 చెస్ పోటీలకు జిల్లా జట్టు సిద్ధమైంది. జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఫైర్ చెస్ స్కూల్‌లో నిర్వహించిన ఎంపికలకు జిల్లా నలుమూలల నుంచి 55 మంది క్రీడాకారులు హాజరుకాగా... అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 8 మందిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి కెవి.జ్వాలాముఖి తెలిపారు. ఎంపికైన వారిలో బాలుర విభాగంలో కాంద్రేగుల ప్రహ్లాద్, పవన్‌కుమార్, రూపేష్‌కుమార్, అక్కివరపు పరివేష్, బాలికల విభాగంలో కుందన ప్రియ, జాస్మిన్, సాయి జాహ్నా శ్రీ, రియాన్ ఉన్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపిక పోటీలకు న్యాయ నిర్ణేతలుగా శ్రీనివాసరావు, ధనలక్ష్మితో పాటు జిల్లా అధ్యక్షుడు బిఎ. రావు పర్యవేక్షించారు.

కాశీ విశ్వేశ్వరుని సేవలో జెడ్పీ చైర్మన్


కాశీ విశ్వేశ్వరుని సన్నిధిలో మంత్రి అమర్‌నాథ్‌తో కలిసి పూజలు నిర్వహిస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కాశీ విశ్వేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో కలిసి శనివారం అభిషేకాలు, పూజలు చేశారు. ప్రజలపై పరమేశ్వరుని కరుణా కటక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, మహా శివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆ భగవంతుని ప్రార్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు యడ్ల పైడిరాజు, గంట సతీష్, పీలకా శ్రీనివాసరెడ్డి, పైలా పెద్ద, అట్టాడ శ్రీను, పువ్వల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య నిధి 'రా.ర.వే'

- ఎనిమిదేళ్లుగా నెలవారీ కార్యక్రమాలు
- వర్ధమాన సాహితీవేత్తలు, రచయితలకు అవకాశాలు – రెండు తెలుగు రాష్ట్రాల్లో పేరొందుతున్న రా.ర.వే.
- నేడు విస్మృత కళింగాంధ్ర సాహితీ సభ పుస్తకావిష్కరణ
- నేడు ఎనిమిదవ వార్షికోత్సవం


ఆవిష్కరించనున్న విస్మృత కళింగాంధ్ర సాహితీ ప్రభ పుస్తకం

రాజాం సిటీ: సమాజాభ్యుదయంలో సాహిత్యం పాత్ర ఎనలేనిది. ఇందుకు అవిశ్రాంతంగా రా.ర.వే (రాజాం రచయితల వేదిక) సభ్యులు కృషి చేస్తున్నారు. రాజాం రచయితల వేదిక ఓ సాహిత్య నిధిలా సాహితీ ప్రియులను అలరిస్తుంది. వర్ధమాన రచయితలను, కవులను పరిచయం చేస్తూ వారికి రచనా శైలికి దిక్సూచిగా నిలుస్తూ.. రాజాం పట్టణానికి ఖ్యాతినార్జించి పెడుతోంది. సాహిత్యం, సమాజం రెండు కళ్లు అనే మూల సూత్రంతో 2015 జనవరి 25న ప్రారంభించిన రాజాం రచయితల వేదిక ఎనిమిదేళ్లు పూర్తి చేసుకుంది. ముగ్గురి ఆలోచనలతో మొలకెత్తిన వేదిక పదిమందితో ప్రారంభమై మూడు పదులు దాటింది. ప్రతి నెల చివరి ఆదివారం ఒక సాహిత్య సమావేశం నిర్వహించుకుంటూ ఇప్పటి వరకు 96 సమావేశాలు పూర్తి చేసుకుంది. ఎనిమిదేళ్ల కాలంలో నన్నయ్య నుంచి నేటి వరకు అనేక మంది కవులు మీద, వారి రచనల మీద, వివిధ ప్రక్రియలపై, భాషా చరిత్ర, సాహిత్య చరిత్ర వంటి అనేక విషయాలపై సాహిత్య గోష్టి నిర్వహించారు. వేదిక సభ్యులు తమ రచనలతో ఇంతింతై వటుడింతై అన్న విధంగా మంచి కవులుగా, రచయితలుగా వెలుగొందుతున్నారు. తెలుగు భాష ఉనికి కోల్పోతుందన్న ఆవేదనతో ఈ వేదిక 'తెలుగుమాట – వెలుగుబాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.

నేడు ఎనిమిదవ వార్షికోత్సవం

స్థానిక ఒక ప్రైవేటు పాఠశాలలో రాజాం రచయితల వేదిక ఎనిమిదవ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించనున్నామని వేదిక నిర్వాహకులు గార రంగనాథం తెలిపారు. సమావేశంలో 'విస్మృత కళింగాంధ్ర సాహితీ సభ' అనే గ్రంథాన్ని సాహితీ రత్నాకర, సాహిత్య వాచస్పతి డాక్టర్ దామెర వెంకటసూర్యారావు ఆవిష్కరించనున్నారని పేర్కొన్నారు.

గజరాజుల బెంబేలు

- ఆకతాయిల కవ్వింపులతో..
- ఏనుగులు తిష్ట వేసిన చెరుకు తోటకు నిప్పు పెట్టిన ఆగంతకుడు
- భయంతో గజరాజుల పరుగులు
- మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది
- ఏడెకరాల్లో పంట నష్టం


కిమ్మి – నడుకూరు సమీపంలో ఉన్న ఏనుగులు

వీరఘట్టం: మండలంలోని నడుకూరు – కిమ్మి గ్రామాల మధ్య చెరుకు తోటలో తిష్ట వేసిన ఏనుగులు ఆకతాయిల కవ్వింపు చేష్టలతో బెంబేలెత్తిపోతున్నాయి. ఏనుగులు ఉన్న చెరుకు తోటకు కిమ్మి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నిప్పు పెట్టడంతో అగ్ని భయంతో ఏనుగులు పరుగులు పెడుతూ రోడ్డుపైకి వచ్చేశాయి. ట్రాకర్లు ఏనుగుల దారి మళ్లించడంతో కిమ్మి నుండి కొట్టుగుమ్మడ గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న మామిడి తోటలోకి చొరబడి సాయంత్రం వరకు అక్కడే తిష్ట వేశాయి. రాత్రికి ఏనుగులు వేరే ప్రాంతానికి తరలి వెళ్లొచ్చని అధికారులు అంచనా వేశారు. అయితే ఏడు ఏనుగుల గుంపులో హరి అనే ఏనుగు గుంపు నుండి తప్పిపోయింది. నడుకూరు, చిట్టపులివలస, జె.గోపాలపురం మీదుగా మూలలంక పరిసర ప్రాంతం వైపు ఒంటరి ఏనుగు వెళ్లినట్టు ఫారెస్టు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ ఏనుగులను చూసేందుకు పెద్ద సంఖ్యలో జనాలు కిమ్మి – నడుకూరు రోడ్డుపైకి రావడంతో రోడ్డంతా జనసందోహంగా మారింది. ఏనుగులు ఎటు నుండి ఎటువైపు వస్తాయో తెలియక ఫారెస్టు అధికారులు, పోలీసులు తలలు పట్టుకున్నారు. శుక్రవారం రాత్రి నడుకూరు వద్ద జనాలను కంట్రోల్ చేస్తుండగా ఏనుగుపైకి ఓ గుర్తు తెలియని వ్యక్తి రాయి విసరడంతో ఆ రాయి పోలీసు హెడ్‌కానిస్టేబుల్ వాసుదేవరావు తగిలింది. చెప్పుకోలేని చోట రాయి తగలడంలో హెచ్‌సీ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ప్రస్తుతం ఆయన పరిస్థితి బాగానే ఉంది.

చెరుకు తోట దగ్ధం

ఏనుగులు ఉన్న చెరుకు తోటకు నిప్పు పెట్టటడంతో పంట వేసిన రైతులు కోడి తాతబాబు, వాసుదేవరావులకు చెందిన నాలుగెకరాల చెరుకు తోట పూర్తిగా కాలిపోయింది. కావాలనే తమ పొలానికి ఎవరో నిప్పు పెట్టారని రైతులు లబోదిబోమంటున్నారు. మరో రైతు రౌతు రామారావుకు చెందిన ఎకరన్నర మొక్కజొన్న పంటను ఏనుగులు ధ్వంసం చేశాయి. పాలకొండ రేంజర్ తవిటినాయుడు, సెక్షన్ ఆఫీసర్ హరికృష్ణ, డీఆర్‌ఓ రవిబాబుతో పాటు వీరఘట్టం పోలీసు సిబ్బంది ఏనుగులు ఉన్న ప్రాంతంలో జనాలను కంట్రోల్ చేస్తున్నారు.

మురిసిన రామతీర్థం


విద్యుత్ కాంతుల నడుమ రామతీర్థం దేవాలయం


ఆలయం లోపల దీపాలు వెలిగించి జాగారంలో పాల్గొన్న భక్తులు


బోడికొండపై శిఖర దీపం వద్ద ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, కుటుంబ సభ్యులు

విజయనగరం జిల్లా రామతీర్థంలో శివరాత్రి సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. ఆలయం వద్ద అఖండ దీపాలంకరణలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీతారామ లక్ష్మణుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. దేవాలయం విద్యుద్దీప కాంతుల నడుమ మెరిసిపోయింది. జాగారాలకు భక్తులు తరలివచ్చారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం


ఆలయ ప్రాంతంలో భక్తుల సందడి

అదృశ్యమైన యువకుడి మృతి

- ఆదర్శనగర్ సమీపంలోని చెరువు ఒడ్డున మృతదేహం లభ్యం
- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు


తుప్పల్లో పడి ఉన్న వెంకటేష్ మృతదేహం

రాజాం సిటీ: స్థానిక మెంటిపేట ఎస్సీ కాలనీకి చెందిన దేవులపల్లి వెంకటేష్ (25) మృతదేహం మున్సిపాల్టీ పరిధి ఆదర్శనగర్‌కు సమీపంలోని చెరువు ఒడ్డున కనిపించింది. ఈ ఘటనకు సంబంధించి ఎస్‌ఐ వై.రవికిరణ్ తెలిపిన వివరాలు.. మృతుడు గత నెల 19న ఇంట్లో నుంచి వెళ్లిపోయి ఎప్పటికీ రాకపోవడంతో 23న అతని తండ్రి అప్పలస్వామి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పట్లో పోలీసులు యువకుడు అదృశ్యంపై కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా ఆదర్శనగర్, గోపాలపురం మధ్యలో చెరువు వద్ద కట్టెలకోసం వెళ్లిన కొంతమంది మహిళలు అక్కడ మృతదేహం ఉన్నట్లు శనివారం గుర్తించి స్థానికులకు తెలిపారు. వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఇన్‌చార్జి సీఐ హెచ్.ఉపేంద్ర సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. గతంలో నమోదైన మిస్సింగ్ కేసులపై ఆరా తీసి దేవులపల్లి వెంకటేష్‌గా గుర్తించారు. చాలా రోజుల క్రితమే చనిపోయి ఉంటాడని తెలిపారు. తమ కుమారుడు మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని తల్లిదండ్రులు అప్పలస్వామి, పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

వ్యక్తిపై దాడి

విజయనగరం క్రైమ్: విధులు ముగించుకుని ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి పీవీఆర్ ఆస్పత్రి రోడ్డులో గాజులరేగలో ఉన్న తన ఇంటికి సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిపై నలుగురు వ్యక్తులు దాడి చేసి అతని నుంచి పర్స్, నగదు కాజేసేందుకు సిద్ధపడ్డారు. అది అడ్డుకుందామనుకున్న మరోక వ్యక్తిపై దాడి చేసి, అతని వద్దనున్న డబ్బులు కాజేశారు. ఇదంతా చూస్తున్న మరికొందరు ఆ నలుగురిలో ఒకరిని సాగర్‌గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. బాధితుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బి.వెంకటరావు తెలిపారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

FREE TRAINING

■ PRAISE THE LORD: పేద అమ్మాయిలకు HYD-కూకట్‌పల్లిలో ఫ్రీ-వసతితో HR+ మీడియా+ డిజి॥మా॥+ అకౌంట్స్+కంప్యూటర్‌లో 120డేస్ ట్రైనింగ్, తర్వాత వర్క్‌ఫ్రమ్ హోమ్ ఆదాయం, డిగ్రీ+ స్మార్ట్ ఫోన్ మస్ట్, ఫోన్ 9182242332. [HA-2415]

PLOT FOR SALE

■ విజయనగరం జొన్నాడ విలేజ్‌లో VUDA ప్లాటు 400 Sq.yds, West Facing హైవేకి 1/2 కి.మీ దూరంలో అమ్మకంనకు కలదు. ఫోన్ : 89786 05566 [V-775047]

■ 257 Sq yds. Plot 64, Pusapatirega Mandalam, Thotadam Vill. VZM Dist. 30 feet Road 66 feet Length, 35 Feet Width, With Fencing. Total Cost 12 Lakhs. Ph : 93932 66016 [V- 1707]

■ హైదరాబాద్, ఇబ్రహీంపట్నం-జనహర్ష డ్రీమ్ సిటీ- 1 & 2లోని ప్లాట్లు అమ్మబడును. మరియు కొనబడును. సంప్ర: 9247266234, 8886972345 [H-793508]

FOR RENT / SALE

■ Commercial Space for Rent / Sale. 1400 Sq ft. Location : Chamber of Commerce Building, Shop No.1, G/F, Vulliveedhi, VZM. Ph : 76758 98007, 99893 71187 [V-1742]

PROPERTY FOR SALE

■ Old House at Lanka Veedhi, VZM, 162 Sqyds, North Face, 40ft Road, Rate Rs.40,000/- Sqyd. Ph : 82474 72656 [V-5630]

CATERING SERVICES

■ ప్రభు కుకింగ్ & కేటరింగ్స్ (స్థాపితం 1993) : మీ వివాహాది శుభకార్యములకు, ఇతర అన్ని రకముల ఫంక్షన్‌లకు వెజ్ & నాన్-వెజ్ క్యాటరింగ్ చేయబడును. N.Raju : ఫోన్ : 98663 45299, 90632 45299, YSR : 98493 05985 [V-1708]

CATERING SERVICES

■ కనకమహాలక్ష్మి కేటరింగ్ : వైజాగ్ వివాహాది శుభకార్యములకు ఇతర ఫంక్షన్లకు క్వాలిటీఫుడ్ క్యాటరింగ్ కొరకు సంప్ర : K.S.ప్రసాద్, మద్దిలపాలెం. ఫోన్ : 93463 04680, 92471 29764 [V-6071]

HOTEL MANAGEMENT

■ విజయనగరం హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. ఫోన్: 7036406699, 9492314123 [S-1156928]

WANTED

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్ట్ డ్రైవరు-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1226251]

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-834]

■ వైజాగ్ పరిసర ప్రాంతాలలో వృద్ధులకు సేవ చేయుటకు (24గంటలు) ఆడవారు & మగవారు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. ఫోన్ : 95530 22344 [V-726]

■ పుత్రేల గ్రామం నందు వేమిరెడ్డిపల్లిలో 7 ఎకరాల మామిడితోటలో వ్యవసాయ పనులు చేయుటకు ఫ్యామిలీ కావలెను. జీతం: నెలకు 10,000 ఇవ్వబడును. ఇల్లు ఇవ్వబడును ✆ 81210 41819 [B-1166867]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781837]

■ బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే: వంట మనుషులు - 25 వేలు, ట్యూషన్‌కు - 30 వేలు, ఇంటిపనికి : 15 వేలు, సంగీతపు టీచర్ - 25 వేలు. హైదరాబాద్. ఫ్రీ భోజనం + వసతి ✆ 98662 52220 / 98492 52220 [B-331]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని ₹3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9959617233,9032048893 [M-1190577]

■ Wanted Civil Supervisors, Civil Engineers & Marketing Executives with Min. Exp, Freshers Can Also Apply. Ph : 81255 10181 [V-3959]

■ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. స్త్రీ/పు-30, అర్హత : 10th ఆపైనా, జీతం : 10వేలు + ఇన్సెంటివ్ కలదు. జనతా హ్యాపీ లైఫ్ ప్రైవేట్ లిమిటెడ్. సంప్ర : 93903 67499 [V-2179]

■ మన విశాఖ జిల్లాలో రెడి టూ కుక్, ఫ్రెష్‌కట్, వెజిటేబుల్స్ ఏరియాల వారిగా, గ్రామాల వారిగా పనిచేయుటకు యువతి, యువకులు & పేపర్‌బాయ్స్ కావలెను. విద్యార్హత సంబంధం లేదు. ఏరియాలు వారిగా అన్ని ఏరియాలు తెలిసి ఉండాలి. వయస్సు : 20-35సం॥లోపు కావలెను. ఆండ్రాయిడ్ ఫోన్, టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా ఉండవలెను. ఫోన్ : 63097 36777 [V-775202]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp, Dr, Q:5th- డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd, Ph: 7995374999 [HA.998]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ J Group కంపెనీ హైదరాబాద్‌లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. Age: 18 to 30, సాలరీ: 14,000/- to 40,000/-+ కమీషన్. Qualification: 10th, Inter, Degree. ఫోన్ 9666610433. [HA-741]

■ మహిళలకు గొప్ప సువర్ణ అవకాశం మీకు తెలిసిన వంట నైపుణ్యంతో మీ ఇంటివద్దనుండే స్థిరమైన ఆదాయాన్ని పొందండి. ఈ నెల 25న విశాఖపట్నంలో మ. 3 గం. ఉచిత సెమినార్. ఫోన్ : 6309527444. [H-787444]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.